1St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

Good for Health | Best for Readers | THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 206 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 21 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 206 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 21 June 2025 PAGES : 8 PRICE : 3/-

# యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం,
- రాష్ట్రవ్యాప్త వేడుకలకు పిలుపు
- విశాఖ ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు హాజరు
- యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందన్న చంద్రబాబు
- వాడవాడలా యోగా సాధనతో చరిత్ర సృష్టిద్దామని పిలుపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 20)

ఆంధ్రప్రదేశ్‌లో రేపు (జూన్ 21) జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా యోగా సాధనలో సరికొత్త రికార్డు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

2

## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ... 'యోగాంధ్ర'కు సర్వం సిద్ధం

ప్రపంచ యోగా దినోత్సవం కోసం విశాఖకు గవర్నర్ అబ్దుల్ నజీర్

పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి 'యువగళం' పుస్తకం అందజేత

నేడు విశాఖలో 5 లక్షల మందితో 'యోగాంధ్ర' కార్యక్రమం

ప్రపంచ రికార్డు లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ భారీ ఏర్పాట్లు

'యోగాంధ్ర'కు హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 20)

రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి, మంగళగిరి శాలువాతో సత్కరించారు. అనంతరం, -మిగతా 2లో

## 25 వేల మంది విద్యార్థులతో సూర్యనమస్కారాల ప్రపంచ రికార్డు...

విశాఖలో విద్యార్థుల అపూర్వ యోగా ఘట్టం

25 వేల మంది సూర్య నమస్కారాలతో ప్రపంచ రికార్డు!

గిరిజన విద్యార్థుల ప్రతిభను కొనియాడిన మంత్రి నారా లోకేశ్

ప్రధాని మోదీకి కానుకగా గిన్నిస్ రికార్డును అందిస్తామని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 20)

మనమంతా గర్వపడాల్సిన రోజని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25 వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని -మిగతా 2లో

## ట్యాపింగ్‌పై సాక్ష్యం ఇస్తా.. చర్యలు తీసుకోకపోతే సీఎందే బాధ్యత

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 20)

రాష్ట్రంలో ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిదని.. ఇప్పుడు కుంటి సాకులు చెబుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పుడు అది చేయలేక కోర్టు, కేంద్రంపై నెట్టేసి విమర్శలు చేస్తున్నారని -మిగతా 2లో




## మాపై దాడులు ఆపాలని భారత్‌ను అడిగాం: పాక్ ఉప ప్రధాని

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 20)

పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్.. పాకిస్థాన్‌లోని అనేక ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణి దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. అనంతరం ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందాన్ని తానే కుదిర్చానని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రధాని మోదీ ఇచ్చిన స్పష్టతతో మాట మార్చుకున్నారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం



## అందుకే.. ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 20)

భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. "జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా"అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు.

## అణు ఒప్పందంపై అమెరికాతో చర్చించే ప్రసక్తే లేదు : ఇరాన్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 20)

తమపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికా తో ఎలాంటి అణు ఒప్పంద చర్చలు జరిపేది లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అణు ఒప్పందంపై ఇరాన్ చర్చలకు రాని పక్షంలో రెండు వారా ల్లోగా దాడులపై నిర్ణయం తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చి స్పందిస్తూ.. 'అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా చర్చలకు రావాలని పేర్కొంది. అయితే, మేం వాటిని తిరస్కరిస్తున్నాం' అని పేర్కొన్నారు. ట్రంప్ చేస్తున్న ఇజ్రాయెల్ -మిగతా 2లో



## జగన్ వ్యాఖ్యలను ఖండించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ కమ్మ సంఘం

కమ్మవారు ఒక పార్టీకే పరిమితమా అన్న జగన్

కమ్మవారు అన్ని పార్టీల్లో ఉన్నారన్న కమ్మ సంఘాలు

విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడొద్దని జగన్ కు హితవు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 20)

వైసీపీ అధినేత జగన్ ఇటీవల కమ్మ సామాజికవర్గంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. "కమ్మవారు ఒక పార్టీలోనే ఉండాలా?" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను కమ్మ గ్లోబల్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ కమ్మ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. విజయవాడలో -మిగతా 2లో



## ఇరాన్‌కు మరో ముప్పు.. పాక్ గుండెల్లో గుబులు

(షణ్ముఖ వెలుగు, ఢిలీ,జూన్ 20)



ఇరాన్‌లో పరిస్థితులు అంతకంతకూ దిగజారుతున్నాయి. ఓవైపు ఇజ్రాయెల్ క్షిపణుల మోత మోగిస్తుండగా.. అమెరికా ఎప్పుడు దాడి చేస్తుందో తెలియని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఇరాన్ మరో సమస్యల వలలో చిక్కుకుంటోంది. ఓ వైపు బలోచిస్థాన్ వేర్పాటు వాదులు, మరోవైపు ఇరాన్ వేర్పాటువాదులు కాచుకొని కూర్చున్నారు. సరైన సమయం కోసం వేచి చూస్తున్నారు. ఈ పరిస్థితులు ఇరాన్‌తోపాటు, పాకిస్థాన్‌కు కూడా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇరాన్ బలహీనపడుతున్న వేళ, తమ ఆశయాన్ని సాధించుకోవడానికి ఇదే సరైన సమయమని ..ఇరాన్, పాకిస్థాన్‌లోని మిలిటెంట్ గ్రూప్‌లు పావులు కదుపుతున్నాయి.

### పాకిస్థాన్‌కు ప్రమాద ఘంటికలు

ఇరాన్‌లో ఖమేనీ పాలనను అంతం చేసేందుకు అటు ఇజ్రాయెల్, ఇటు అమెరికా సిద్ధపడుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఒకవేళ ఖమేనీ ప్రభుత్వం కూలిపోతే.. బలోచిస్థాన్ ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుందని పాక్ భావిస్తోంది. ఇదే అంశాన్ని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో.. పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ప్రస్తావించారు. ఎక్కువ మంది బలోచ్ ప్రజలు పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్, ఇరాన్ సరిహద్దులో ఉన్న సిస్థాన్, బలూచిస్థాన్ ప్రాంతాల్లో ఉన్నారు. సిస్థాన్, బలూచిస్థాన్ ప్రాంతాల్లోని బలోచ్ ప్రజలను అక్కడి ఇరాన్ ప్రభుత్వం అణచివేస్తోంది. తాజా పరిస్థితుల్లో వీరంతా ఏకమై ప్రత్యేక బలోచిస్థాన్ కోసం పోరాటం ఉద్ధృతం చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) పాకిస్థాన్ మిలటరీపై తరచూ దాడులకు పాల్పడుతోంది. అంతేకాకుండా గతంలో జప్ఫార్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేసింది.

### రెండు దేశాల్లోనూ 'జైష్ అల్ అదిల్' గుబులు

పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న జైష్ అల్ అదిల్ మిలిటెంట్ గ్రూప్ ఇప్పుడు ఇటు పాకిస్థాన్, అటు ఇరాన్ గుండెల్లో గుబులు రేపుతోంది. ఇది ఇరానియన్ వేర్పాటువాద సంస్థ. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తమకు ఓ గొప్ప అవకాశమని ఈ సంస్థ ఇప్పటికే ప్రకటించింది. అయితే, ఈ సంస్థలోనూ ఎక్కువ మంది బలోచ్ వాళ్లే ఉండటంతో.. దాని ప్రభావం పాక్‌పైనా ఉండొచ్చని ఆ దేశం కంగారుపడుతోంది. " జైష్ అల్ అదిల్ ఇరాన్ ప్రజలందరి పట్ల సోదర భావాన్ని చాటుతోంది. ముఖ్యంగా బలూచిస్థాన్ ప్రజలంతా సాయుధ దళాలపై పోరాటానికి సిద్ధం కావాలి" -మిగతా 2లో

# యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

**యోగా – మన సంస్కృతి, మన ఆరోగ్యం**

యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, అది మనకు లభించిన అమూల్యమైన సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గించడంలో యోగా పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. "యోగాను నిత్యం ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచే దీనికి నాంది పలుకుదాం" అని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి అన్నారు. యోగా సాధన ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

"ప్రధాని నరేంద్ర మోదీ గారి సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్ లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం" అని ఆయన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వారసత్వంగా మనకు అందిన ఈ యోగా విద్యను మనమంతా ఆచరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ... 'యోగాంధ్ర'కు సర్వం సిద్ధం

తన యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన పుస్తకాన్ని మంత్రి లోకేశ్ గవర్నర్ నజీర్‌కు అందజేశారు.

శనివారం (జూన్ 21) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో 'యోగాంధ్ర' పేరిట భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచ రికార్డు లక్ష్యంగా సుమారు 5 లక్షల మందితో ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాల్గొంటున్న నేపథ్యంలో, 'యోగాంధ్ర'పై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి నెలకొంది. ప్రధాని వస్తుండడంతో ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత చేకూరింది. ఈ బృహత్తర కార్యక్రమ ఏర్పాట్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విశాఖ నగరం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

## 25 వేల మంది విద్యార్థులతో సూర్యనమస్కారాల ప్రపంచ రికార్డు...

ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వం జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లాకు చెందిన 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించే దిశగా అడుగులు వేశారు.

ఈ రోజు గిరిజన విద్యార్థులను చూస్తుంటే వారి కమిట్‌మెంట్, పట్టుదల స్పష్టంగా కనిపిస్తున్నాయని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచిందని, ఒక్క పిలుపుతో వారంతా కష్టపడి దేశంతో పాటు ప్రపంచం మనవైపు చూసేలా చేసినందుకు ప్రభుత్వం తరపున విద్యార్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిత్రాత్మక ప్రదర్శన ఒక ప్రపంచ రికార్డు అని, దీనిని శనివారం అధికారికంగా ప్రకటిస్తారని ఆయన వెల్లడించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులందరికీ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎన్నడూ జరగని విధంగా నిర్వహించి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీని కోరారని, అందుకు అనుగుణంగానే ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని లోకేశ్ గుర్తుచేశారు. శనివారం (జూన్ 21) జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో 5 లక్షల మంది పాల్గొని మరో గిన్నిస్ రికార్డు సృష్టించబోతున్నారని ఆయన ప్రకటించారు.

యోగా అనేది కేవలం ఆసనాలు కాదని, అది మన జీవన విధానమని, మనందరికీ క్రమశిక్షణ నేర్పుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఉన్నప్పుడు తన తండ్రి చంద్రబాబు తనతో యోగా చేయించేవారని, ఉదయాన్నే నిద్రలేవడం మొదట్లో కష్టంగా అనిపించినా, ఆయన నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదల వల్లే తాను ఈ రోజు ఈ స్థాయికి చేరుకున్నానని వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. అదే క్రమశిక్షణ, పట్టుదల ఈ విద్యార్థుల్లోనూ ఉందని, దానిని ఎప్పటికీ మరువొద్దని సూచించారు.

ఆంధ్రులుగా మన కోరికలన్నీ ప్రధాని నరేంద్ర మోదీ తీరుస్తున్నారని మంత్రి లోకేశ్ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపారని, విశాఖకు రైల్వే జోన్ ఇచ్చారని, నిలిచిపోయిన అమరావతి పనులను పునఃప్రారంభించారని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవసరమైన సంస్థలను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్నా, విశాఖ అన్నా ప్రధాని మోదీకి చాలా ప్రేమ అని, ఏడాదిలో రెండోసారి ఆయన విశాఖకు వస్తున్నారని

## మొదటి పేజీ తరువాయి

గుర్తుచేశారు. ఆయనకు కానుకగా ఈ రోజు విద్యార్థులు సాధించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. ఈ విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల చూస్తుంటే తన కుమారుడు దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడని, ఈ లక్షణాలను దేవాన్ష్‌కు కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు.

## మాపై దాడులు ఆపాలని భారత్‌ను అడిగాం: పాక్ ఉప ప్రధాని

గురించి తాజాగా పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమపై దాడులు ఆపాలని భారత్‌ను కోరిన మాట వాస్తవమేనని అంగీకరించారు. ఆ సమయంలో భారత్ తమ ముఖ్య వైమానిక స్థావరాలైన నూర్‌ఖాన్, షోర్కోట్‌లపై దాడి చేసిందని ఇషాక్ దార్ వెల్లడించారు.

ఈ దడుల వల్ల తమ దేశానికి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉండడంతో ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అమెరికాను కోరినట్లు తెలిపారు. సౌదీ యువరాజు ఫైజల్ ఫోన్‌కాల్ ద్వారా భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో సంప్రదింపులు చేశామని వివరణ ఇచ్చారు. "ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ మే 7న పాక్‌లోని పలు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణి దాడులు చేసింది. అనంతరం ఇరుదేశాల మధ్య జరిగిన దాడుల్లో భారత సైన్యం నూర్ ఖాన్ వైమానిక స్థావరం, షోర్కోట్ వైమానిక స్థావరంపై దాడి చేసినట్లు గుర్తించాము. సౌదీ యువరాజు ఫైసల్ నాకు ఫోన్ చేశాడు. కాల్పుల విరమణ గురించి భారత్‌తో మాట్లాడాలా అని ఫైసల్ అడగగా.. సహాయం చేయమని ఆయనను కోరాను. మరోవైపు ఈ విషయంపై అమెరికాతోనూ చర్చలు జరిపాము. అనంతరం ఫైసల్ మళ్లీ కాల్ చేసి తాను భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడానని.. భారత్ కూడా కాల్పుల విరమణకు సానుకూలంగా ఉందని ఆయన తెలిపారు" అని ఇషాక్ దార్ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాదాపు డజను సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. భారత క్షిపణులు పాక్ ఆయుధాగారాలు, ఎఫ్–16, జేఎఫ్–17 వంటి విమానాలు దాచిన సర్గోదా, భోలారీ ఎయిర్ పోర్టులతోపాటు.. పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌కాన్, షోర్‌కోట్ ఎయిర్ బేస్‌లను కూడా ధ్వంసం చేశాయి. రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సమీపంలో ఇండియన్ ఆర్మీ ప్రిసిషన్ స్ట్రైక్స్ చేసింది. దానికి అతిచేరువలో పాక్ న్యూక్లియర్ కమాండ్ కంట్రోలు ఉంది. అణ్వాయుధాలను నియంత్రించడం, నిల్వ చేయడంలో దీని పాత్ర అత్యంత కీలకం. భారత్ దాడుల తీవ్రతకు వణికిపోయిన పాక్ చివరకు కాళ్లబేరానికి వచ్చింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయాలనే లక్ష్యం నెరవేరడంతో కాల్పుల విరమణకు భారత్ సైతం అంగీకరించింది.

## అణు ఒప్పందంపై అమెరికాతో చర్చించే ప్రసక్తే లేదు : ఇరాన్

అనుకూల వ్యాఖ్యలు చూస్తే.. దాడుల్లో అమెరికా ప్రమేయం ఉందనే విషయం స్పష్టమవుతోందన్నారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు పిలుపునిచ్చారన్నారు. తాము ఆత్మరక్షణ కోసం పోరాడుతున్నామని, ఇది ఆగదని అరాఘ్చి అన్నారు. ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో అణు స్థావరాల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. పరస్పర దాడులతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. ఈ క్రమంలో ఇరాన్‌పై సైనిక చర్య కు అమెరికా సిద్ధమవుతున్నట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. దీనిపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. ట్రంప్ ఈ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది. టెహ్రాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే అధ్యక్షుడు సిద్ధంగా ఉన్నారని తెలిపింది.

## జగన్ వ్యాఖ్యలను ఖండించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ కమ్మ సంఘం

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు కమ్మ సంఘాల నేతలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. కమ్మవారి సేవా సమితి ఉపాధ్యక్షులు గుమ్మడి రామకృష్ణ మాట్లాడుతూ, కమ్మవారు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నారని, వైసీపీలో కూడా కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. ఓదార్పు యాత్రలో కమ్మ కులం గురించి ప్రస్తావించడం అనవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. తమ సామాజిక వర్గానికి చెందిన కొడాలి నాని వంటి వారితో తమనే తిట్టించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేని నారా భువనేశ్వరిని అసెంబ్లీ సాక్షిగా దూషించారని గుర్తుచేశారు. అమరావతిని కమ్మరావతిగా అభివర్ణించారని, ప్రభుత్వ అధికారులకు కులాలను అంటగట్టి అవమానించారని మండిపడ్డారు.

"రాజకీయాలు మాట్లాడుకోండి, అంతేకానీ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించవద్దు" అని జగన్‌కు హితవు పలికారు. ఓదార్పు యాత్రలో "నరికేస్తాం" అంటూ వ్యాఖ్యలు చేసిన వారిని ఖండించకపోగా, ఆ వ్యాఖ్యలకు జగన్ సంతోషపడ్డారని విమర్శించారు. జగన్ తన విధానాలు మార్చుకోవాలని, మతాలు, కులాల మధ్య విద్వేషాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని, ఆయన వైఖరి ఇలాగే కొనసాగితే పొరపాటున కూడా అధికారంలోకి రారని తేల్చిచెప్పారు. ప్రజలు జగన్ వస్తున్నారంటేనే భయపడిపోతున్నారని వ్యాఖ్యానించారు. అన్ని కులాలను సమానంగా చూడాలని, అన్ని కులాల వారు ఓట్లు వేస్తేనే ఎవరైనా అధికారంలోకి వస్తారని రామకృష్ణ పేర్కొన్నారు.

కమ్మ సేవా సమితి అధికార ప్రతినిధి పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ, జగన్ తన రాజకీయ పర్యటనలో రాజకీయాలు మాట్లాడాలి కానీ, ఒక కులం ప్రస్తావన తీసుకురావడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జగన్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజిక వర్గంపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించారని ఆరోపించారు. రాజధాని అమరావతిని విచ్ఛిన్నం చేయడానికి కమ్మవారిపై ఇతర కులాల వారికి విద్వేషాలు కలిగించేలా వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. జగన్ ప్రతి విషయానికి కమ్మ కులాన్ని ఆపాదిస్తున్నారని విమర్శించారు. "మీ కంటే ముందు అనేక రెడ్డి కులస్తులు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఏ ఒక్కరూ కూడా కమ్మ కులస్తులను ద్వేషించలేదు. సమాజ సేవకు కమ్మ కులస్తులు కట్టుబడి ఉన్నారు. నిబంధనల ప్రకారం ప్రమోషన్లు రావాల్సిన కమ్మ అధికారులను మీరు ఏ విధంగా అడ్డుకున్నారో అందరికీ తెలుసు. సమాజంలో ద్వేషాలు, కులాల మధ్య చిచ్చు పెట్టేలా చేసేవారిని రాజకీయాల నుంచి బహిష్కరించాలి" అని సుధాకర్ డిమాండ్ చేశారు.

కమ్మ సేవా సమితి ప్రతినిధి సూరపనేని స్వరూప రాణి మాట్లాడుతూ, జగన్ పరామర్శ యాత్ర ఉద్దేశ్యం ప్రజలను రెచ్చగొట్టడమేనని ఆరోపించారు. పోలీసుల సూచనలు పాటించకుండా వందల మందిని పోగుచేసి, ప్రజలను, పోలీసులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలపై భవిష్యత్తులో సమావేశాలు నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రెంటపాళ్ల పర్యటనలో 2029లో అధికారంలోకి వస్తే అందరినీ నరుకుతామంటూ ప్లకార్డులు ప్రదర్శించారని గుర్తుచేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా, భయం లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుంటే జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. రెంటపాళ్లలో వైసీపీ వ్యవహారశైలిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖండిస్తే, అందులో తప్పేముందని జగన్ మాట్లాడుతున్నారని, ఇటువంటి వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్మ సామాజిక వర్గాన్ని అవమానించకుండా చూడాలనేది కమ్మ వారి సేవా సమాఖ్య ప్రధాన డిమాండ్ అని స్వరూప రాణి స్పష్టం చేశారు.

## ఇరాన్‌కు మరో ముప్పు.. పాక్ గుండెల్లో గుబులు

అని జైష్ అల్ అదిల్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఏదేమైనా.. ఇరాన్–పాకిస్థాన్ సరిహద్దుకు ఇరువైపులా ఉన్న మిలిటెంట్లు తమ ప్రభుత్వాలపై దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పరిస్థితులు అనుకూలిస్తే వారిద్దరూ కలిసి పోరాటం చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బలోచ్ ప్రజలు కేవలం పాకిస్థాన్‌లో మాత్రమే కాకుండా, ఇరాన్, అఫ్గానిస్థాన్‌లో జీవిస్తున్నారు. పాకిస్థాన్ జనాభాలో 3.6 శాతం వీళ్లే. ఇరాన్, అఫ్గానిస్థాన్ జనాభాలో 2 శాతం వరకు ఉంటారు.

**సొంత ఇంటి నుంచే ఖమేనీకి ముప్పు**

ఖమేనీకి సొంత ఇంటి నుంచే ముప్పు ఎదురవుతోంది. ఆయన పాలనను అంతం చేసేందుకు అక్కడి మైనార్టీ పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ఇరాన్‌లో షియా ముస్లింలదే ఆధిపత్యం. ఇక్కడ బలోచ్, కుర్దులు మైనార్టీ వర్గాలు. వీరిలో ఎక్కువ మంది సున్నీలు. సుప్రీం లీడర్ ఖమేనీ నేతృత్వంలోని షియా ప్రభుత్వ పాలనలో వీరంతా అణచివేతకు గురయ్యారు. ఇరాన్‌లో సుమారు 10 నుంచి 12 మిలియన్ల మంది ప్రజలు కుర్దులు. ఆ దేశ మొత్తం జనాభాలో ఇది 15 శాతం. ప్రస్తుతం వీరంతా ఖమేనీ ప్రభుత్వం కూలిపోతేనే.. పరిస్థితులు మారుతాయని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇరాక్, సిరియా, తుర్కియేలో కుర్దులు మైనార్టీలు. కుర్దిష్ మిలిటెంట్ గ్రూప్‌ను ఇటీవల తుర్కియే ప్రభుత్వం అణచివేసింది. అంతేకాకుండా అహ్మద్ అల్ షారా పాలనలో సిరియాలోని కుర్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఇరాన్‌లోనూ అదే పరిస్థితి.. ఖమేనీ ప్రభుత్వం వారిని తీవ్ర అణచివేతకు గురిచేస్తోంది.

ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవాలని ఇరాన్‌లోని కుర్దిష్ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. 'ఖమేనీ పాలనను అంతం చేయాలని అక్కడి ప్రజలకు పిలుపునిస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌లోని భయానక పరిస్థితులు తొలగిపోవాలన్నా, ప్రజలు స్వేచ్ఛగా రోడ్ల మీద తిరగాలన్నా.. కచ్చితంగా ఖమేనీ పాలన అంతం కావాల్సిందేనని కుర్దిస్థాన్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇరాన్ (%చఈఆ।%) ప్రకటించింది. ఇలా అన్ని వైపుల నుంచి ముంచుకొస్తున్న ప్రమాదాన్ని తట్టుకొని ఖమేని నేతృత్వంలోని ఇరాన్ ప్రభుత్వం ఎంత మేర మనుగడ సాధించగలదన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## ట్యాపింగ్‌పై సాక్ష్యం ఇస్తా.. చర్యలు తీసుకోకపోతే సీఎందే బాధ్యత

మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భాజపా సంసిద్ధంగా ఉందన్నారు. "కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసుపై ఎన్నికల ముందు విమర్శలు చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?భాజపా నాయకులు, స్టేట్ ప్రెసిడెంట్‌తోపాటు నా ఫోన్ కూడా ట్యాపింగ్ అయిందని జూబ్లీహిల్స్ పోలీసులు చెప్పారు. సోమవారం వెళ్లి సాక్ష్యం, ఇతర వివరాలు వారికి అందిస్తాను. మేము సాక్ష్యం అందించాక కూడా దీనిపై చర్యలు తీసుకోకపోతే సీఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత"అని అన్నారు.

# పెద్దవరంలో యోగా పై అవగాహన ర్యాలీ




**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జూన్ 20)**

మండలంలోని పెద్దవరం గ్రామంలో శుక్రవారం యోగా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే మహాభాగ్యం మొదలగు నినాదాలతో ర్యాలీ కొనసాగింది. యోగాతో ఆరోగ్యం, మనశ్శాంతి కలుగుతుందని యోగాను ప్రతిరోజు దినచర్యగా చేసుకోవాలని సూచించారు. ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ చిన్న ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్ బీబులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు శనివారం ఉదయం పాఠశాలలో నిర్వహించు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి గ్రామములోని పెద్దలను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి విజయవంతం చేయాలని కోరారు.

# ఈవిఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)**

జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం) గోదాములను శుక్రవారం స్టేట్ ఎలక్షన్ డిప్యూటీ సిఈఓ విశ్వేశ్వరరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ లో భద్రపరచిన ఈవిఎం యంత్రాలు బి.యు లు, సియు లు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు. అప్రమత్తుంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాస రావు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నుండి కోనేటి వెంకటరావు, బీజేపీ తరపున గుర్రం సత్యం, మాకినేని అమర్ సింహ, కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్కె రసూల్, రాజశేఖర్‌రెడ్డి, ఉపేంద్ర, నవీన్, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, వీఆర్ఏలు, డేటా ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.








షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

## ఎంఆర్‌సీ నుంచి కదిలిన బ్యాగులు, పుస్తకాలు

షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

4

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# విద్యా హక్కు చట్టానికి తూట్లు



- పాఠశాల పుస్తకాలు విక్రయాలు
- విద్యార్థులను జలగల్లా పీక్కుతింటున్న ప్రైవేటు యాజమాన్యం
- జోరుగా ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్లు
- ఫీజుల వివరాలు నోటీసు బోర్డుల్లో కనిపించని వైనం
- తరగతుల వారీగా భారీగా పెంపు
- విద్యా సామగ్రి, యూనిఫాం, ఎక్స్ట్రా యాక్టివిటీస్ పేరుతో వసూళ్లు
- శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, వసతులు కరువు
- ఎక్కడా అమలు కాని విద్యా హక్కు చట్టం
- పాఠశాలల అర్హతపై తల్లిదండ్రుల్లో కొరవడిన అవగాహన

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 20)

పాఠశాలలు పునఃప్రారంభమై ప్రైవేట్ యాజమాన్యాల ఫీ'జులుం' కాలం ప్రస్తుతం నడుస్తోంది. షూ నుంచి టై వరకు, బలపం నుంచి పెన్ను వరకు.. స్కూల్లో అడుగు పెట్టినప్పటి నుంచి ఇంటి గంట కొట్టే వరకు ఫీజుల మోత మోగిస్తున్నాయి. ఒక్క విద్యే కాదు.. అనేక వ్యాపారాలకు స్కూల్స్ కేంద్రంగా మారాయి. స్కూల్ ఫీజు, బుక్స్ ఫీజు, వ్యాను ఫీజు, ఎక్స్ట్రా యాక్టివిటీస్ పేరిట ఫీజులు చెల్లించి.. యూనిఫాం కూడా యాజమాన్యం చెప్పిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి. దీంతో ఒక విద్యార్థిని చదివించాలంటే తల్లిదండ్రులకు ఆర్థిక భారం తడిచి మోపెడవుతోంది. విద్యా సంస్థల అక్రమ ఫీజుల వసూళ్లను, డొనేషన్లను అరికట్టడంలో అటు విద్యాశాఖ, ఇటు విద్యార్థి సంఘాలు ఎంత ప్రయత్నించినప్పటికీ విఫలమవుతూనే ఉన్నాయి. మార్కాపురం డివిజన్‌లో దాదాపు 200 కార్పొరేట్, ప్రైవేటు పాఠశాల లున్నాయి. వీటిల్లో ఎల్కేజీకి రూ.15 వేలతో మొదలైన చదువు.. 8, 9, 10 తరగతులకు ఒక్కో విద్యార్థికి రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఓ మోస్తరు స్కూల్స్ ఈ ఫీజుల్లో ఓ పది వేల రూపాయలకు అటు ఇటుగా హెచ్చు, తగ్గులున్నాయి. యాజమాన్యాలు తరగతుల వారీగా ఎంత ఫీజు తీసుకుంటున్నారో పాఠ శాలల్లోని నోటీసు బోర్డుల్లో వివరాల పట్టిక అందు బాటులో ఉంచాలి. ఈ మేరకు విద్యాశాఖాధికా రులు చెబుతున్నప్పటికీ ఏ పాఠశాలలో కూడా ఫీజుల చార్టులు కనిపించడం లేదు. పెగా యూని ఫాం, నోట్ బుక్స్, గైడ్లు, మా దగ్గరే కొనుగోలు చేయాలంటూ హుకుం జారీ చేస్తున్నాయి. ఒక్కటో తరగతికి రూ.4 వేలు మొదలు పదో తరగతికి రూ.12 వేల వరకు బుక్స్ పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారు. వీటితో పాటు లైబ్రరీ, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాయామం, కంప్యూటర్ కోర్సులు, స్కూల్ బస్ చార్జీల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు.

**నాణ్యమైన విద్య.. అధికారులకే ఎరుక..**

కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వస తులు కల్పించడంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యనందించాలని విద్యాశాఖాధికారులు యాజ మాన్యాలకు పదే పదే చెబుతున్నారు. ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందించాలని స్పష్టం చేస్తున్నారు. కానీ, వాస్తవంలో..

ఒత్తిడితో కూడిన విద్యనందించడం మినహా ఆటపాటలకు కార్పొరేట్ పాఠశాలల్లో అస్కారం లేకుండా పోతోం ది. ఫీజులు అధికం.. వసతులు శూన్యం అన్న చం దంగా మారింది. ప్రత్యేక తరగతి గదులు.. ఆ గదుల్లో సీట్ల మేరకే విద్యార్థులకు బోధన జరుగు తుందని, అందుకు తగ్గట్లు వసతులు కల్పిస్తామని చెబుతూ.. యాజమాన్యాలు రూ.వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటు న్నాయే కానీ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయటం లేదని తల్లిదండ్రుల నుంచి విమ ర్శలు వినిపిస్తున్నాయి.

**తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన విషయాలు..**

పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించే ముందు తల్లిదండ్రులు ఆకర్షణీయ ప్రకటనలు చూసి మోసపోవద్దు. చేర్పించే పాఠశాలకు అసలు ప్రభుత్వ గుర్తింపు ఉందా.. లేదా..? అనేది తొలుత విచారించుకోవాలి. పాఠశాల భవనం నాణ్యతపై ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలిం చాలి. జీ ప్లస్-1 భవనాలు ఉంటే అగ్నిమాపక పరికరాలు, ఏదైనా ప్రమాదం వాటిల్లితే తక్షణమే మంటలు ఆర్పే పూర్తి స్థాయి వ్యవస్థ ఉండాలి.

మరుగుదొడ్లు, నీటి సదుపాయం, మౌలిక సదుపా యాలను తప్పనిసరిగా చూసుకోవాలి. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో 20 నుంచి 40 మందికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నారా.. లేరా.. తెలుసుకోవాలి.

ఉన్నత పాఠశాలలో అయితే సబ్జె క్టుల వారీగా ఒకరు చొప్పున ఉపాధ్యాయులు ఉన్నారా, విద్యార్థుల మానసిక, శారీరకోల్లాసానికి ఉపకరించే క్రీడా ప్రాంగణం, అనుగుణంగా క్రీడా ఉపాధ్యాయులు ఉన్నారా లేరా అనే విషయాలపై ఆరా తీయాలి. అన్ని సబ్జెక్టులకు అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన ఉన్న పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి.

**నిబంధనలు ఇలా..** విద్యా హక్కు చట్టంలో భాగంగా పేద విద్యార్థులకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించాలి. కానీ, ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. యాజమాన్యాలు విద్యార్థులకు సరిపడా గదులు, వసతులు కల్పించాలి. పాఠశాల భవనాల నిర్మాణ నాణ్యత ధ్రువీకరణ పత్రం ఉండాలి. విద్యార్థుల మానసిక ఎదుగుదలకు ఆట స్థలం, లైబ్రరీ, ప్రహరీ, అగ్నిమాపక శాఖ జారీ చేసిన నో-అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందాలి. తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సౌకర్యం, కంప్యూటర్ గది, మరుగు దొడ్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన ఉపాధ్యాయులతోనే బోధన చేయించాలి. పిల్లలు స్కూల్ బయట రోడ్డు దాటడానికి సౌకర్యం కల్పించాలి. ఫీజుల వివరాలు స్పష్టంగా పాఠశాల నోటీసు బోర్డులో అతికించాలి. ప్రభుత్వ పుస్తకాలతోనే బోధన సాగించాలి. ఒక గదిలో 40 మంది విద్యార్థులు దాటితే మరో సెక్షన్ కోసం, అలాగే ప్రీ-ప్రైమరీ నిర్వహణకు అనుమతులు తీసుకోవాలి.

## భూ సమస్యలతో పాటు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)

జిల్లాలో భూ సమస్యలతో పాటు వివిధ సర్టిఫికెట్స్ కొరకు వచ్చే అర్జీపై రెవెన్యూశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించి రెవెన్యూశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో జరిగిన రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి, రెవెన్యూ అధికారులతో కలసి కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, రెవెన్యూ శాఖ కు పని అప్పగిస్తే పని అయిపోతుందని, ఎలా చేయాలని చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ ఇతర శాఖలకు ఆదర్శంగా ఉందని, రానున్న రోజుల్లో కుడా ఇతర శాఖలకు రెవెన్యూ శాఖ ఆదర్శంగా నిలవాలన్నారు. వివిధ భూ సమస్యలపై, సర్టిఫికెట్స్ కొరకు పేద ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు అర్జీలతో (తరువాయి 4లో...)

## భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 20)

భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అవార్డులు, జ్ఞాపికలతో సత్కరించారు. విజ్ఞానం పెంచుకుంటేనే రెవెన్యూశాఖ ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించగలమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ శాఖలన్నింటికీ మాతృ శాఖగా రెవెన్యూ శాఖ నిలుస్తోందన్నారు. ప్రత్యేక




గుర్తింపు ఉన్న రెవెన్యూ శాఖ పుట్టినరోజును ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడానికి అనుమతులు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. 240 సంవత్సరాల క్రితం రెవిన్యూ బోర్డు ఏర్పాటు కాగా, ఆ రోజునే రెవిన్యూ డే గా పాటిస్తున్నట్లు చెప్పారు. (తరువాయి 4లో...)

## 13 ప్రయివేటు విద్యాసంస్థలకు నోటీసులు

డిఈఓ ఆదేశాలతో పొదిలి ప్రయివేటు పాఠశాలల్లో మార్కాపురం డిప్యూటీ డిఈఓ ఆకస్మిక తనిఖీలు

ఫీజుల పట్టిక బోర్డు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలి

పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మార్కాపురం డిప్యూటీ డీఈఓ మామిళ్ళపల్లి శ్రీనివాసులు

4


వెలుగు
పుస్తకాల పేరుతో రూ.60 లక్షల దోపిడి
www.shanmukhavelugu.com
20 Jun 2025 - Page 3

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

## నల్లబర్లీ పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేస్తాం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)

రైతుల వద్ద ఉన్న నల్ల బర్లీ పొగాకు మొత్తాన్నీ కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. మద్దిపాడు మండలం గార్లపాడు గ్రామంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్‌తో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన పొగాకును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చీమకుర్తి, మద్దిపాడు, పామూరు, దొనకొండ, కొత్తపట్నం, ముండ్లమూరు, పొదిలి, తాళ్లూరు, నాగులుప్పలపాడు, ఒంగోలు వంటి 10 మండలాలలో 1088 మంది రైతులు 4841 ఎకరాల విస్తీర్ణంలో నల్లబర్లీ పొగాకు సాగు చేసినట్లు చెప్పారు. తద్వారా 50,380 క్వింటాళ్ల పొగాకు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకు మొత్తాన్నీ మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో తొలిసారి నల్లబర్లీ పొగాకును మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయిస్తున్నట్లు చెప్పారు. హెచ్.డి.ఎం. రకం పొగాకును కిలో రూ.120, హెచ్.డి.ఎక్స్. రకం పొగాకును కిలో రూ.60 చొప్పున అధికా రులు కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. తేమ శాతం 20 లోపు ఉండేలా చూసు కోవాలని రైతులకు సూచించారు. మార్క్ ఫెడ్ కు విక్రయించాలనుకునే రైతులు ముందుగా సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. తద్వారా రైతులు ఏ రోజు ఏ ప్లాట్ ఫారం వద్దకు పొగాకును తీసుకురావాలో వారి మొబైల్ కు ముందస్తు సందేశం వస్తుం దని వివరించారు. ఈ నిబంధనలు పాటించి అధికార యంత్రాంగానికి సహకరించాలని రైతులకు ఆయన సూచించారు. తమది రైతులకు అండగా నిలిచే ప్రభుత్వమని, పూర్తిస్థాయిలో నల్లబర్లి పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. (తరువాయి 4లో...)

# భూ సమస్యలతో పాటు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలి






వస్తుంటారని, క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు వారి సమస్యలను సావదానంగా విని సత్వరం పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు పనిచేసినప్పుడే ప్రజల్లో రెవెన్యూ శాఖపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. భూ సమస్యలతో పాటు వివిధ సర్టిఫికెట్స్ కొరకు వచ్చే అర్జీపై రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించి రెవెన్యు శాఖకు మంచి తీసుకురావాలని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖలో ఉత్తమ సేవలందించిన రెవెన్యూ ఉద్యోగులను, పదవీ విరమణ చెందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కు సంబంధించి బుక్స్, రికార్డ్స్ తో ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. తొలుత రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మినీ స్టేడియం నుండి ఏర్పాటు చేసిన ర్యాలీ ని జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మినీ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు కొనసాగింది. రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, పార్థసారథి, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.












# ఎంఆర్‌సీ నుంచి కదిలిన బ్యాగులు, పుస్తకాలు





వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 20.06.25
శుక్రవారం

ఎంఆర్‌సీలో మూలుగుతున్న బ్యాగులు, పుస్తకాలు

వారం రోజులు గడుస్తున్నా పాఠశాలలకు చేరని వైనం
నిద్రమత్తులో విద్యాశాఖ అధికారి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 19)

కొండపి మండలంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమవుతోంది. ఈ నెల 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు తెరుచుకున్నాయి. (తరువాయి 4లో...)

www.shanmukhavelugu.com
20 Jun 2025 - Page 3

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 20)**

కొండపి ఎంఆర్‌సిలో మూలుగుతున్న పుస్తకాలు, బ్యాగులు అనే శీర్షిక పేరుతో షణ్ముఖ వెలుగు దినపత్రికలో శుక్రవారం కథనం ప్రచురితమైంది. ఈ కథనాన్ని చూసుకున్న కొండపి ఎంఈఓ హుటాహుటిన ఎంఆర్‌సికి చేరుకుని అక్కడ ఉన్న పుస్తకాలు, బ్యాగులను అటోలకు ఎక్కించి దగ్గరుండి అన్ని పాఠశాలలకు పంపించివేశారు. దీనిపై వివిధ పాఠశాలల ఉఫాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లితండ్రులు షణ్ముఖ వెలుగు దినపత్రికకు అభినందనలు తెలియజేశారు. పత్రికల్లో కథనాలు వస్తే తప్ప అధికారులు పని చేసే పరిస్థితి లేదని మరో సారి స్పష్టమైందని తల్లిదండ్రులు చెబుతున్నారు.

# భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు



ఆర్ ఎస్ ఆర్ మొదలైన నాటినుండి రెవెన్యూకు ప్రత్యేక హోదా ఉందన్నారు. రెవిన్యూలో భూమి దస్త్రాల విలువ రూ.కోట్లతో సమానమన్నారు. ఇందులో పనిచేస్తే ఎంతో విలువ, హోదా లభిస్తుందన్నారు. విపత్తు సమయాలలో రెవెన్యూ శాఖ ఉద్యోగుల సేవలు వెల కట్టలేనివన్నారు. అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేసేది రెవెన్యూ శాఖ ఒకటేనన్నారు. రెవెన్యూ శాఖలో అన్ని హోదాలలో శిక్షణ పొందిన తరువాతనే ఐఏఎస్ లుగా నియమితులవుతారన్నారు. రెవెన్యూ శాఖలోకి వచ్చిన ప్రతి ఉద్యోగి చట్టాలు, జీవోలపై అవగాహన పొందితేనే ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. ప్రజలకు విశేష సేవలందించే భాగ్యం రెవిన్యూశాఖ ద్వారానే ఏర్పడుతుందన్నారు. నూతనంగా రెవిన్యూలోకి వచ్చే ఉద్యోగులకు చట్టాలపై కనీసం అవగాహన ఉండటం లేదన్నారు. విధుల నిర్వహణలో మరింత ప్రావీణ్యం పొందాలన్నారు. ఈనెలఖరకు ఉద్యోగ విరమణ ముగ్గురు తహసిల్దార్లు సీతారత్నం, త్రిపుర బాల సుందరమ్మ, వెంకటరత్నంలను ప్రత్యేకంగా అభినందించారు. జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రత్యేక అధికారాలున్న రెవెన్యూశాఖ మాతృశాఖగా ప్రాచుర్యం పొందిందని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ చెప్పారు. విపత్తు, ఎన్నికల నిర్వహణ సమయంలో రెవిన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రెవెన్యూ బోర్డు ఏర్పాటైన నాటి నుంచి రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన అధికారాలతో ముందుకు సాగుతోందన్నారు. రెవిన్యూ అధికారులు భూ పరిపాలన అధికారులుగా వ్యవహరించడం విశేషమన్నారు. రెవెన్యూ శాఖకు ఉన్న విస్తృతమైన అధికారాలను వివరించారు. ప్రజలకు నిరంతరం సేవలందించే ప్రత్యేక హోదా రెవెన్యూ శాఖకు ఉందని బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా చెప్పారు. ప్రభుత్వంలో రెవెన్యూశాఖ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు న్యాయం చేయడంలోనూ ప్రథమంగా నిలుస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగాలు బాగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని కె ఆర్ ఆర్ సి ఉపకలెక్టర్ లవన్న చెప్పారు. భూమికి అన్ని రకాల భూములకు యాజమాన్య హక్కులు కలిగి ఉండేది, కల్పించేది రెవెన్యూ శాఖ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కనకరాజు, తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## 13 ప్రయివేటు విద్యాసంస్థలకు నోటీసులు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 20)**

పొదిలి పట్టణంలోని ప్రయివేటు విద్యాసంస్థలు పుస్తకాల పేరుతో రూ.60 లక్షల దోపిడీ పేరుతో షణ్ముఖ వెలుగు దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన కథనం సంచలనంగా మారింది. ఈ కథనం పై జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు నూతనంగా మార్కాపురం డిప్యూటీ డీఈఓ బాధ్యతలు స్వీకరించి మామిళ్ళపల్లి శ్రీనివాసులు శుక్రవారం పొదిలి ప్రయివేటు విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆయన వారికి పలు సూచనలు చేశారు. రేపటి నుంచి ప్రతి పాఠశాలలో మీరు వసూలు చేస్తున్న స్కూల్ ఫీజు వివరాలు తెలిపే పట్టికను తప్పక ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయించడం నేరమన్నారు. అలా ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు ఎందుకు విక్రయిస్తున్నారో సంజాయిషీ ఇవ్వాలని 13 ప్రయివేటు విద్యాసంస్థలకు ఆయన నోటీసులు ఇవ్వడంతో పాటు మరో మారు ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే క్షమించేది లేదని హెచ్చరించారు. మరి అధికారి మాటలకు విలువిచ్చి వాటిని పాటిస్తారో లేక ఇలాంటి ఉత్తర్వులు చాలా చూసామని మౌనంగా ఉంటారో వేచి చూడాల్సిందే....!

# నల్లబర్లీ పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేస్తాం

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మార్క్ ఫెడ్ సంస్థ మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ప్రాజెక్టు మేనేజర్ కళ్యాణ్ రామ్, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ ఆదిలక్ష్మి, రైతు సంఘాల నాయకులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## సూర్యలంక బీచ్‌లో యోగాసనాలు చేయడానికి ఏర్పాట్లు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 20)**



ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా బాపట్ల మండలం సూర్యలంక బీచ్ తీరంలో ఏర్పట్లను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు. శనివారం 10 వేల మందితో సూర్యలంక బీచ్‌లో యోగాసనాలు చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. శనివారం ఉదయం 5 గంటలకు యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభం అవుతుంద ని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.





# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా


















**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)**

ఈ నెల 21న జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో 6,458 ప్రదేశాల్లో సుమారు 11 లక్షల మందితో ఒకే సమయంలో నిర్వహించే యోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఒంగోలులోని మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, బి ఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువు పతంజలి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ సంవత్సరం 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలోని వైజాగ్ లో జరిగే యోగ కార్యక్రమంలో గౌరవ భారత ప్రధానమంత్రి , రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనబోతున్నట్లు తెలిపారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ చేయబోతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు, ఒక లక్షా 50 వేల ప్రదేశాల్లో ఒకే సమయంలో యోగ సాధన చేయబోతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా గత నెల మే 21వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించేలా యోగాంధ్ర కాంపెయిన్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో 11 లక్షల మంది ప్రజలను యోగ కోసం రిజిస్టర్ చేసి వారందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రేపు జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో 6,458 ప్రదేశాల్లో ఒకే సమయంలో యోగ కార్యక్రమం నిర్వహించబడునని కలెక్టర్ వివరించారు. శుక్రవారం వచ్చిన స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఇదే స్ఫూర్తి తో రేపు జరగనున్న యోగ దినోత్సవ వేడుకల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. 21వ తేదీ యోగ దినోత్సవం అనంతరం కూడా ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలను కోరారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ భారత దేశంలో పుట్టిన యోగా యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కోరిన మీదట ఐక్యరాజ్య సమితి 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, అప్పటి నుంచి ప్రతి ఏడాది జూన్ 21వ తేదీన యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. రేపు జరగనున్న 11వ అంతర్జాతీయ దినోత్సవం రోజున వైజాగ్‌లో భారత ప్రధానమంత్రి పాల్గొను యోగ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొంటున్నారన్నారు. ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో యోగ యొక్క ఆవశ్యకతను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్ ను విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ను జీవన శైలిలో భాగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని, రేపు జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ప్రజలందరూ పాల్గొని యోగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ నేటి దైనందిన జీవితంలో అనేక ఒత్తిడి లు, సమస్యలతో జీవనం సాగిస్తున్న తరుణంలో వాటిని అధికమించాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగ సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆరోగ్యాన్ని, మన ఆశయాన్ని, మన అభివృద్దిని సాధించాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్లుగా ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చునన్నారు. యోగను ప్రజలందరి జీవితంలో భాగం చేయడానికి జిల్లాలో నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. రేపు జరగనున్న యోగ దినోత్సవం కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా ఎస్పి ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ 2047లో ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ ను సాధించాలన్న లక్ష్యంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్ ను నెల రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. యోగ యొక్క గొప్పతనాన్ని తెలియ చేయాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యంగా మహిళలకు యోగ పట్ల అవగాహన కల్పించినట్లయితే ఆ కుటుంబం ఆరోగ్యకరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గాయకులు శరత్ కుమార్ రూపొందించిన యోగ గేయాన్ని ఆవిష్కరించి గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, డిఆర్డిఏ, మెప్మా పిడిలు నారాయణ, శ్రీహరి, ఆయుష్ శాఖ ఆర్డిడి శ్రీమతి పద్మజాతి, జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, డిఎస్డిఓ శ్రీమతి రాజరాజేశ్వరి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వాహనదారులకు జరిమానా, జైలు శిక్ష




**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 20)**

మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 5 మందికి గిద్దలూరు కోర్టు షాక్ ఇచ్చింది. మద్యం తాగి వాహనం నడిపిన 5 మందిని డ్రంకన్ డ్రైవ్ లో పరీక్షించిన బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో న్యాయమూర్తి కె. భరత్ చంద్ర ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించడంతో పాటు ఒకరికి 5 రోజులు ఇద్దరికీ 3 రోజులు మరో ఇద్దరికి 2 రోజులు శిక్ష విధించారు. ముద్దాయిలు 10వేలు జరిమానా కట్టని యెడల మరో 15 రోజులు పాటు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవీంద్రారెడ్డి వాహనదారులను హెచ్చరించారు.

# రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

## తహసీల్దార్ పుల్లారావు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 20)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకలు రీ-సర్వే జరిగిన గ్రామాలలో జాయింట్ ల్యాండ్‌గా పడినందున, 'తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ' లబ్ధిదారులకు భూ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు పొన్నలూరు తహసీల్దార్ వి పుల్లారావు వెల్లడించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో రీసర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో జాయింట్ ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్పీఎం) కలిగిన లబ్ధిదారుల భూములకు సంబంధించి విస్తీర్ణంలు అధికంగా నమోదు కావడం వల్ల 'తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ' పథకానికి అనర్హులుగా చూపినట్లు గుర్తించామన్నారు. జాయింట్ ఎల్పీఎం కలిగిన రైతులు తమ పేరునున్న భూమిని తప్పనిసరిగా సింగిల్ ఎల్ పీఎంగా మార్చించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనివల్ల భూమి వివరాలు ఖచ్చితంగా నమోదవుతాయని తెలిపారు. దీని ద్వారా 'తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ' పథకంలో న్యాయమైన విధంగా లబ్ధి అందించగలమని పేర్కొన్నారు. ఈ సబ్ డివిజన్ ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. భూమి వివరాల్లో ఖచ్చితత్వం ఉండకపోతే ప్రభుత్వ పథకాలు అందించడంలో జాప్యం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం పథకం అమలులో స్పష్టత ఏర్పడి, అసలైన లబ్దిదారులకు ప్రయోజనం అందుతుందని తెలిపారు.

# యువగళం పుస్తకాన్ని ఎంపీ మాగుంటకు అందజేసిన మంత్రి నారా లోకేష్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా యువతను భాగస్వామ్యం చేస్తూ 226 రోజుల పాటు 3,312 కి.మీల మేర చేపట్టిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అందజేశారు.

# ఇరిగేషన్ అధికారికి వినతి పత్రం ఇచ్చిన శీలం వీధి ప్రజలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 20)**

కంభం గ్రామంలోని శీలం వీధిలో 250 సంవత్సరాల క్రితం ఉన్న సత్యమ్మ గుడిని శీలం వీధి గ్రామ ప్రజలు మరమ్మత్తులు చేస్తుండగా కంభం మండల ఇరిగేషన్ అధికారులు గుడి పనులు ఆపాలని, కాలువ స్థలంలో గుడి నిర్మాణం చేస్తున్నారని జిల్లా అధికారుల నుంచి గుడి మరమ్మత్తుల పనులు ఆపాలని అధికారులు తెలిపారు. ఈ విషయమై శీలం వీధి గ్రామ ప్రజలు కంభం మండల ఇరిగేషన్ అధికారి శ్రీనివాస నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సత్యమ్మ తల్లి గుడి పూర్వకాలం నుండి అక్కడే ఉంది మేము ఇప్పుడు కట్టినది కాదు. 250 సంవత్సరాలు చరిత్ర కలిగిన గుడిని మరమ్మత్తులు చేస్తూవుంటే అధికారులు అకారణంగా ఆపివేయడం మంచి పద్ధతి కాదని శీలం వీధి గ్రామ ప్రజలు అధికారికి విన్నవించుకున్నారు.

# పల్లా సింహాచలంకి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి








**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 20)**

విశాఖపట్నం సీతంపేటలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం, ఇటీవల స్వర్గస్తులైనారు...శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పల్లా సింహాచలం మంచికి మారుపేరు, విశాఖ-2 నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు ఆదర్శప్రాయమైనవన్నారు. అభివృద్ధి పనుల్లో ఆయన చూపిన కృషి చిరస్మరణీయం," అని పేర్కొన్నారు. అంతకుముందు ఆయన పల్లా శ్రీనివాసరావుని, వారి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించి, వారి తండ్రి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మార్కాపురం ఉపవిద్యాశాఖాధికారిగా మామిళ్ళపల్లి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 20) పొదిలి మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తూ పూర్తి అదనపు భాధ్యతలతో మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా మామిళ్ళపల్లి శ్రీనివాసులు శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ స్థాయిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, వి శ్రీదేవి, వైవీ సుబ్బారెడ్డి, యం సుధాకర్, రామాంజనేయరెడ్డి, మార్కాపురం మండల విద్యాశాఖాధికారి రాందాస్ నాయక్, కె శర్వాణి, బాలుర ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు ఓవి వీరారెడ్డి, సైమన్, రవిశేఖర్, రమేష్‌రెడ్డి, పండిత పరిషత్ రాష్ట్ర బాధ్యులు రవిచంద్ర, తదితరులు కలిసి ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు వేసి అభినందనలు తెలిపారు.

## ప్రపంచ యోగా డేను జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 20) ప్రపంచ యోగ డే పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన శనివారం మీ యొక్క సచివాలయ పరిధిలో ఏర్పాటు చేస్తున్న యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొని యోగాను అభ్యసించి ఆరోగ్యవంతులుగా ఉండాలని మార్కాపురం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ యోగ చేయడం వలన శారీరక రుగ్మతల నుంచి బయటపడవచ్చని, శారీరకంగా మనిషి దృఢంగా ఉండేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాను చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. యోగ డేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

## కేకే చారిటబుల్ ట్రస్ట్ అధినేత కసునూరి మౌలాలి స్కూల్ కిట్స్ అందజేత





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 20) కసునూరి కాశమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కసునూరి మౌలాలి గండ్లపల్లి గ్రామానికి ఎలిమెంటరీ స్కూల్ 35 మంది విద్యార్థులకు సొంత నిధులచే సంవత్సరానికి సరిపడా పుస్తకాలు పెన్నులు జామెంట్రీ బాక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లెబోయిన ప్రసాద్ అరికేశవ వారి సమక్షంలో స్కూల్ పిల్లలకు ఈ కిడ్స్ అందించడం జరిగినది ఆ గ్రామస్తులందరూ కసునూరి కాశమ్మ ట్రస్ట్ వారికి ఆ సంస్థ అధినేత కసునూరి మౌలాలికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి నాయకులు సంద కాశిరెడ్డి, పాపా కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు నిరసిస్తూ నిరసన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)

పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద పెంచిన పని గంటలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నడిపారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని నుంచి 10 గంటల పని విధానం అమలు చేయాలని జీవో జారీ చేయడం జరిగింది. మహిళల చేత నైట్ డ్యూటీలు చేయాలని జీవో విడుదల చేశారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని కట్టుకొని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి పని గంటల పెంపు , మహిళల చేత నైట్ డ్యూటీలు , ప్రభుత్వ రంగ పరిశ్రమలు నిర్వీర్యం చేయటం ,యూనియన్ రిజిస్ట్రేషన్‌కు ఆటంకాలు కల్పించటం తదితర కార్యక్రమాలన్నీ ఇటీవల కాలంలో జీవోలు తీసుకు రావడం జరిగింది. గతంలో అనేకమంది పోరాడి సాధించుకున్న హక్కులన్నీ ఇటీవల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేశే ప్రయత్నంలో ఉన్నాయి కార్పొరేట్స్ వీటికి అనుకూలంగా అనేక ప్రకటనలు ఇవ్వడం జరుగుతా ఉంది. కార్పొరేట్స్ ప్రకటన వెనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలంగా ఉన్నాయనేది చాలా స్పష్టంగా కనబడతా ఉంది. ఇలాంటి సందర్భంలో ఐక్యంగా ఉద్యోగులు కార్మికులు పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయి అనేది అనుభవం తెలియజేస్తుంది. ఇటీవల మహిళా వీఆర్ఏలకు నైట్ డ్యూటీలు వేసిన కారణంగా వీఆర్ఏ సంఘం పోరాడి మహిళలకి నైట్ డ్యూటీ జిఓ రద్దు చేసుకున్నారు. అలాంటి అనుభవాలతో పోరాటాలు చేయడం తప్ప వేరే మార్గం లేదని సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం అయ్యపరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, మెడికల్ సేల్స్ అండ్ డిప్రజెంటేటివ్స్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చిరంజీవి లు తమ సందేశం వినిపించారు. ఈ కార్యక్రమంలో జి రమేష్, డీకే రావు, హరిబాబు, టి మహేష్, తంబి శ్రీను, ఎస్ రవి, టి రాము, పి కల్పన, విమోజన్, వి బాలకోటయ్య, పి ఆంజనేయులు, బి సుబ్బారావు, సయ్యద్ మున్వర్ బాషా, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, తదితరులు నాయకత్వం వహించారు.




# ప్రజలు రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోండి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 20)

మాచర్ల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు రెవిన్యూ సేవలను మండల ప్రజలు, రైతులు స ద్వినియోగం చేసుకోవాలనిమాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ కోరారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పరిపాలన విధానంలో ప్రజలకు అధికారులుజవాబుదారితనంగాపారదర్శకంగాఉండాలన్నారు. అన్ని శాఖలకంటే రెవిన్యూ శాఖ ప్రముఖమైందన్నారు. గ్రామ విస్తీర్ణం గాని, హద్దులు గాని రైతుల పొలాల సరిహద్దుల కొలతలు గాని, అడంగల్, వన్ బి రిజిస్టార్, సర్వే రికార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యాప్‌లు, కులం, నివాస, ఆదాయ సర్టి ఫికెట్ లు జారీ చేసే విధానం తహసీల్దార్ కార్యాలయ పరిధిలోనే ఉంటాయాన్నారు. వీటి పై ప్రజలకు అవగాహనకల్పించాల్సిన భాధ్యత రెవిన్యూ శాఖ పై ఉందన్నారు. రెవిన్యూ అధి కారులను గౌరవించక పోయినా పర్వాలేదు గాని అవమానించవద్దని కోరారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఏదైనా ప్రమాదకరమైన సంఘటనలు చోటు చేసుకున్న వాటిని విచారించి పంచ నామా రిపోర్ట్ తయారు చేసే ది రెవిన్యూ శాఖదేనన్నారు. కరోనా, అగ్ని ప్రమాదం, యాక్సిడెంట్‌లు, ఎలక్షన్‌లు జరిగితే వీఆర్వోలు అలెర్ట్ గా ఉంటారన్నారు. ఇక వీఆర్ఏలు మాత్రం గ్రామంలో జరిగే ప్రతి విషయాలను, సమస్యలను తెలుసుకొని ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు మధ్య వారధిగా వ్యవహరిస్తారని అన్నారు. ప్రభుత్వ సమాచారంను ప్రజలకు తెలియజేయటానికి గ్రామంలో చాటింపు వేసి ప్రచారం చేస్తారన్నారు. డిప్యూటీ తాసిల్దార్ వాణి మాట్లాడుతూ1988వ సంవత్సరంలో ఎన్‌టిఆర్ ముఖ్య మంత్రి గా ఉన్నపుడు రెవిన్యూ శాఖలో పలు మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పరిపాలన ప్రజలకు చేరువలో ఉండాలని భావించి సమితులను, మండలాలుగా మార్పు చేసి కరణం, మునిషిఫ్ వ్యవస్థను రద్దు చేశారన్నారు. అప్పుడే భూమి శిస్తు కూడా రద్దు చేశారన్నారు. వారి స్థానంలో 10వ తరగతి అర్హతతో ఎపిపిఎస్ ద్వారా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను 1992లో అమలులోకి తెచ్చారన్నారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధికి 2002లో గ్రామ పంచాయతీ వ్యవస్థను రూపొందించి ఎంపిడిఓకు అను సంధానం చేశారు. 2004లో యంఆర్ఓలను తహసీల్దార్‌గా మార్పులు జరిగాయాన్నారు. అప్పటి నుండి ఈ వ్యవస్థ కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం రెవిన్యూ శాఖలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా రెవిన్యూ అధికారులు సత్కరించారు. తాసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఐ అనిల్ కుమార్, సర్వేయర్ శ్యామల రాజును చౌక డిపో డీలర్లు, పలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## మార్కాపురంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం








(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 20) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ దినోత్సవాన్ని మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో విశిష్టంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ బి. సహెూదిత్ వెంకట త్రివినాగ్ నేతృత్వంలో రెవెన్యూ ఉద్యోగులతో కూడిన ర్యాలీ కార్యాలయం నుంచి ప్రారంభమై గడియార స్థంభం వరకు కొనసాగింది. మానవహారం నిర్వహించి ఈ కార్యక్రమంలో “రెవెన్యూ సేవ అంటే రైతులకు సేవ” అనే నినాదంతో, శ్లోకాలతో కూడిన ప్లకార్డులు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఉద్యోగుల సన్మానం, పుస్తక ప్రదర్శనలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రజల్లో రెవెన్యూ వ్యవస్థపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# యోగాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### యోగా సందేశాన్ని ప్రపంచవ్యాప్తం చేయాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 20)

ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర-2025లో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. లక్షలాది మంది ప్రజల ప్రాతినిధ్యంతో ఈ కార్యక్రమం ద్వారా మన యోగా విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం విశాఖపట్నం వేదికగా జరగబోతున్న ఈ కార్యక్రమానికి సమాంతరంగా వినుకొండ నియోజకవర్గం, పల్నాడు జిల్లా సహా రాష్ట్రం మొత్తం ఇంటింటా యోగాసనాలు వేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈ మేరకు మీడియాతో మాట్లాడారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. విశాఖసాగర తీరంలో జరిగే కార్యక్రమం ఏర్పాట్లలో నారాయణ, అచ్చెన్నాయుడు సహా మంత్రులంతా ఎంతో శ్రమిస్తున్నారని, ఈ సందర్భాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత రాష్ట్రప్రజలందరిపై ఉందన్నారు. యోగాంధ్ర-2025కి తాను ఇన్‌ఛార్జిగా ఉన్న భీమిలి నియోజకవర్గంలో గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో 72వేలమంది యోగాంధ్రలో పాల్గొన బోతున్నారని తెలిపారు. ప్రధానిమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పవన్‌కల్యాణ్, లోకేష్ కూడా యోగాంధ్రలో పాల్గొంటున్నారని తెలిపారు చీఫ్‌విప్ జీవీ. పండగ వాతావరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి అంతా సిద్ధం చేశామన్నారు. విశాఖలో ఒకే చోట 5 లక్షల మంది, రాష్ట్రం మొత్తం మీద 2కోట్ల మందితో యోగాసనాలతో గిన్నిస్ రికార్డు కూడా సాధించ నున్నామని తెలిపారు. యోగా ప్రాచుర్యం పెంచడంతో పాటు విశాఖ నగర ఖ్యాతి ఇనుమడించే లా ఈ కార్యక్రమం చేపట్టడం ఆంధ్రప్రదేశ్‌కే గర్వకారణమన్నారు.



## ఉపాధి హామీ కూలీల ఆందోళన



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 20) మండలంలోని ఓందుట్ల గ్రామంలో ఉపాధి ఉపాధి హామీ పనులు చేసిన హాజరు వేయడం లేదని, పనికిరాని వారికి దొంగ మాస్టర్లు వేస్తున్నారని స్థానిక ఏపిఓ కార్యాలయంలో శుక్రవారం కూలీలు ఆందోళన చేపట్టారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి పని చేసిన వారికి మాత్రమే హాజరు వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# పొగాకును గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**పొగాకు కొనుగోలులో కంపెనీల మెడలు వంచటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**పొగాకు ద్వారా వేల కోట్లు పన్ను రూపంలో ఆదాయం పొందుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**ఒంగోలు సదస్సులో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)**

పొగాకు రైతు లకు గిట్టుబాటు ధరలు ఇప్పించేందుకు ప్రభుత్వాలే ముందుకు వచ్చి పొగాకును కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ డిమాండ్ చేశారు. పొగాకు కు గిట్టుబాటు ధరలు కోరుతూ ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు కొనుగోలు వ్యాపారుల మెడలొంచి పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పొగాకు రూపం లో వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో విదేశీ మార్గద్రవ్యం లభిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాలు ధాన్యం రైతుల సమస్యలను ఏ విధంగా పట్టించుకోవడంలేదని, మద్దతు ధర కంటే రూ.200 నుండి 300 వరకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. రోజు రోజుకు కోళ్ల రైతుల సంఖ్య ఎందుకు పెరుగుతుందో, రైతులకు మద్దతు ధర ఎందుకు లభించడం లేదో కోట్లపై ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు ఎగుమతి దారులకు, వ్యాపార సంస్థలకు మేలు జరిగేలా ఉన్నాయన్నారు. రైతులు నష్టపోతున్నారన్నారు. బర్లి పొగాకు సాగు చేయమని పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు చెప్పటంతో ఎక్కువమంది రైతులు బర్లీ పొగాకు సాగు చేశారన్నారు. విదేశాలలో పొగాకు ఎంత సాగయింది, ఎంత మార్కెటింగ్ జరుగుతుంది, అని అంచనాలకు వచ్చిన తర్వాత మాత్రమే పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు అచ్చ నాకు వచ్చి పొగాకు ఎంత సాగు చేయాలో చెప్పడం మంచిదని ఈ సందర్భంగా వెల్లడించారు. సాగు చేసిన అనంతరం విదేశాలలో పొగాకు ఎక్కువగా పండిందని పేర్కొనటం దుర్మార్గమన్నారు. రైతాంగ పోరాటాల ద్వారా ప్రభుత్వాలు మార్క్ ఫెడ్ ద్వారా బర్లీ పొగాకును కొనుగోలు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. రైతాంగ పోరాటాల ద్వారా మాత్రమే పొగాకు గిట్టుబాటు ధర వస్తుందని పేర్కొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ 1976లో పొగాకు బోర్డు ఏర్పడిందన్నారు. పొగాకు సాగు చేసే రైతులకు పంట మెలకువలు శాస్త్రవేత్తల ద్వారా తెలిపారు అన్నారు. వివిధ పంటలు వేయటం ద్వారా పొగాకు కూడా గిట్టుబాటు ధర లభించేది అన్నారు. దేశ విదేశాలలో పొగాకు ఉత్పత్తులు ధరలను బేరీజు వేసుకొని ప్రభుత్వాలు పంట అంచనాలను ముందస్తుగా రైతులకు తెలియజేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఐటీసీ మోచేతి నీళ్లు తాగే రైతు తొత్తు నాయకులు ఉన్నారని, వారి వేసిన పంటకు మద్దతు ధరలు దక్కించుకొని, మిగిలిన రైతులను మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని పంటలకు సాగు పెట్టుబడి సాయం ప్రభుత్వాలు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ధరలు పతనమయ్యే అవకాశాలు ప్రభుత్వాలకు ముందస్తుగా అవగాహన లేని కారణంగానే రైతులు నష్టపోతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వాల విధానాలు వల్లే దిగుమతులు దిగుమతులు సక్రమంగా జరగటం లేదని, డబుల్ ఇంజన్ సర్కార్లో అన్ని రకాల పంటలకు గిట్టుబాట్లు ధరలు లేవని విమర్శించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మార్క్ ఫెడ్ ద్వారా పొగాకును గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. ఆచార్య రంగ కిసాన్ సంస్థ కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ వర్జీనియా పొగాకు 238 మిలియన్ల పొగాకు ఉత్పత్తి అయింది అన్నారు. పొగాకు వేలం కేంద్రాలలో హై గ్రేడ్ పోగాకు కొనుగోలు జరుగుతుంది




చెప్పా లో గ్రేట్ పొగాకును నో బిడ్ పేర్లతో వెనక్కి పంపుతున్నారని పేర్కొన్నారు. నష్టపోతున్న పొగాకు రైతులను పొగాకు బోర్డు ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఏపీ రైతు కూలి సంఘం సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు మాట్లాడుతూ పొగాకు పొద్దులో ఉండే ఏ చట్టాలు రైతులకు తెలియదు అన్నారు. వేలం కేంద్రాల లీటర్లు ధరల పెంచి మిగిలిన రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వటం లేదన్నారు. ఐటీసీ కంపెనీ యజమానుల కను సన్నలలోనే వేలం కేంద్రాలలో కొనుగోలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ పొగాకు చేసిన ప్రతి రైతు బర్నీ కి రూ.5 లక్షల మేర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శంషాబాద్ లో కూరుకు పోతున్న పొగాకు రైతులు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి పోవాకును ప్రభుత్వాలు నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు నాంచార్లు మాట్లాడుతూ పొగాకు రైతులు నాటుకునేందుకు కేంద్ర ప్రభుత్వాలు వెంటనే దిగిరావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కిసాన్ సంస్థ జిల్లా అధ్యక్షులు దేవరకొండ సుబ్బారెడ్డి మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్లో రైతులకు మోసమే జరిగిందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. ఈనెల 25 నుండి 30 తేదీ వరకు రెండు పొగాకు వేలం కేంద్రాల రీజియన్లలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి కి వినతి పత్రాలు అందజేయాలంటూ వేలం కేంద్ర అధికారులకు సంతకాలతో కూడిన వినతి పత్రాలను అందజేయాలని సదస్సులో నిర్ణయించారు. ఈ సమావేశంలో పొగాకు వేయడానికి కేంద్రం నాయకులు వడ్డెళ్ళ ప్రసాద్, అబ్బూరి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలి

### సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్





**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జూన్ 20)**

మండలంలోని వ్యవసాయ శాఖ సిబ్బందికి ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో దరిశి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన మద్దిపూడి మండలంలో పెండింగ్ లో ఉన్న 72 ఈ కేవైసీ రికార్డులను త్వరితగతిన ఈ కేవైసీ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా అర్హులైన కౌలు రైతులకు, రెవెన్యూ సిబ్బంది సహకారంతో కౌలు కార్డులను జారీ చేయించాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మద్దిపూడిలోని కందుల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సొసైటీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీను, కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన శ్రీ సాయి విద్యార్థులు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 20)**

ఉలవపాడు శ్రీ సాయి హై స్కూల్ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన, రాష్ట్రస్థాయి షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులు, నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులను సత్కరించుకోవడం పరిపాటి అందులో భాగంగా శుక్రవారం శ్రీ సాయి పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పదో తరగతి పూర్తి చేసుకున్న ఎస్డీ సుహానా ఉలవపాడు ఎం.శివసాహిత్ ఉలవపాడు ఎన్. ప్రేమ్ కుమార్ కరేడు, నవోదయ 2025 సంవత్సరంలో సీటు సాధించిన డీ. దీక్షిత్ ఉలవపాడు, పి.బాల మురళీధర్ భీమవరం కు చెందిన విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో విద్యాసంస్థల గౌరవ సలహాదారులు కేశవరపు జాలి రెడ్డి, ఉలవపాడు మండల విద్యాశాఖ అధికారి పి.వి. రమణయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణకు మరియు సెల్ ఫోన్ లను పక్కనపెట్టి తల్లిదండ్రుల మాటలకు విలువ నివ్వాలని చెప్పారు. జాలి రెడ్డి మాట్లాడుతూ శ్రీ సాయి విద్యార్థులు మంచి మార్కులతో రాష్ట్రస్థాయి జిల్లాస్థాయిలో ఈ ప్రాంతానికి ఒక గుర్తింపు తెచ్చారని చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు మార్కులతో పాటు వారి విజయానికి అవసరమైన క్రమశిక్షణను శ్రీ సాయి స్కూల్ అందించడంలో ఎప్పుడూ ముందుంటుందని, ఈరోజు విద్యార్థుల ప్రతిభకు సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ మౌనిక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 20)**

అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక వేడుకలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం నందు ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఇందులో ముఖ్య అతిథిగా మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మామిళ్ళపల్లి శ్రీనివాసులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఇందులో స్కౌట్ విద్యార్థులకు చక్కగా యోగకు సంబంధించిన నినాదాలతో స్కౌట్ మాస్టర్ సయ్యద్ సమీఉల్లా బాష తర్ఫీదునిచ్చారు.

# డాక్టర్ డివిఆర్ సైనిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ జె వెంకట మురళి





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 20)**

ఇంకొల్లులో ఏర్పాటు చేసిన డాక్టర్ డివిఆర్ సైనిక పాఠశాలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శుక్రవారం మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ పాఠశాల ప్రారంభం కానుంది. ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యా బోధన నిర్వహించే సంబంధిత సదరు పాఠశాల భవన సముదాయాన్ని ఆయన పరిశీలించారు. 8 ఎకరాలలో నిర్మించిన ఆ పాఠశాల తరగతి గదులు, వసతి గృహం సదుపాయాలపై ఆరా తీశారు. పాఠశాల నిర్వహణకు ప్రభుత్వ అనుమతులపై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 72 గదులతో నిర్మించిన భవన సమదాయం నాణ్యతా ప్రమాణాలపై ఆరా తీశారు. విద్యాశాఖ మంత్రి కార్యక్రమం ఖరారు కాగానే ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డీఈవో పురుషోత్తం, తహసిల్దార్ ఏ వి ఎస్ శ్రీనివాస్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# జైలులో ఉన్న కార్యకర్తలకు పరామర్శ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 20)**

ఈ నెల 11న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించే సందర్భంలో జరిగిన రాళ్ళు, చెప్పుల దాడిలో పలువురు వైసీపీ కార్యకర్తలు అరెస్టయి ఒంగోలు జైలులో రిమాండ్‌లో ఉన్నారు. శుక్రవారం కార్యకర్తలను మార్కాపురం వైసీపీ సమన్వయ కర్త, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డిలు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రమణారెడ్డి, హెచ్‌ఎంపాడు ఎంపీపీ గాయం సావిత్రి, వైసీపీ లీగల్ టీమ్ నగరికంటి శ్రీనివాసరావు, ధర్నాశి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర వేడుకల విజయవంతంలో సమన్వయమే కీలకం

## యోగాంధ్ర విజయవంతం పై భీమిలి నాయకులు, అధికారులకు దిశానిర్దేశం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు








(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 20)
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తలపెట్టిన యోగాంధ్ర-2025 విజయవంతం కావడంలో సమన్వయమే కీలకంగా నిలవబోతోందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలోని 2కోట్ల మంది ప్రజలను యోగాలో భాగస్వామ్యం చేయాలనే భారీ లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం కావడం అదేస్థాయిలో జన సమీకరణ, వారి సన్నద్ధతను చేపట్టాం అని తెలిపారు. శుక్రవారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, అధికారులతో సన్నాహాక సమావేశం జరిగింది. అధిష్ఠానం నియమించిన నియోజకవర్గం యోగా పరిశీలకులు జీవీ ఆంజనేయులు, మంత్రి సవిత, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ విశాఖలో యోగా చేయబోతున్న 5లక్షలమంది లో 72వేల మంది ఈ ఒక్క నియోజకవర్గం నుంచే రానున్నారని తెలిపారు. అందుకోసం అన్ని వార్డుల నుంచి జన సమీకరణ జరుగుతోందని, వార్డు సచివాలయాల నుంచి వాహనాలు బయలుదేరతాయని చెప్పారు. ఇంత భారీ సంఖ్యలో యోగా చేయడానికి వస్తుండడంతో వారి కోసం అదేస్థాయిలో అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వారిని సమన్వయం చేసు కోవడంలోఅన్ని విభాగాల అధికారులు పరస్పర సహకారంతో సమర్థంగా పనిచేయాలని సూచించారు.

# జగన్ ఉడుత ఊపులకు భయపడేది లేదు

## యాగంటి మల్లికార్జున రావు




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 20)
జగన్ పల్నాడు పర్యటనలో ఓ వ్యక్తి ప్రదర్శించిన "రప్పా... రప్పా" ప్లకార్డు పై మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు తీవ్రంగా స్పందించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పరామర్శల పేరుతో నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. రాష్ట్రానికి లోకేష్ 20 లక్షల కోట్ల రూపాయలు రప్పిస్తున్న ఘనత నారా లోకేష్ దని, రాష్ట్రంలో అలజడులు సృష్టించి, పెట్టుబడులు రాకుండా జగన్ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాడన్నారు.2029 ఎన్నికల తర్వాత నరికి చంపుతామంటూ ప్రదర్శించిన ప్లకార్డులో తప్పు లేదంటూ జగన్ మాట్లాడిన మాటల తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. జగన్ ధోరణి రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎదుర్కోలేక రాష్ట్ర ప్రజలను వక్ర మార్గంలో రెచ్చగొడుతున్నాడన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవస్థలను బెదిరిస్తున్నాడన్నారు. కులాల ప్రస్తావనతో ప్రజలను విభజిస్తున్నాడన్నారు. జగన్ విమర్శిస్తున్న కమ్మ కులానికి గత ప్రభుత్వంలో మంత్రి పదవి కాదు కదా, కనీసం నామినేటెడ్ పదవి కూడా కేటాయించలేదన్నారు. పరామర్శల పేరుతో జగన్ రాష్ట్రంలో విధ్వంసాలకు పాల్పడుతున్నాడన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ. అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చాడన్నారు. 175 సీట్లు ఆశించిన జగన్ ను ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా సిగ్గు రాలేదన్నారు. నక్సలి జాన్ని, ఫ్యాక్షనిజాన్ని అణగదొక్కిన ఘనత బాహుబలి చంద్రబాబు అని అన్నారు. చంద్రబాబు జగన్ ఉడుత ఊపులను లెక్క కూడా చేయడన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.మరోవై పు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాడన్నారు. నాడు జగన్ కు అవకాశం ఇచ్చిన పాపానికి ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజలంతా నరకం చూసారన్నారు. ఇప్పటికైనా జగన్ ధోరణి మార్చుకోవాలని రాష్ట్ర ప్రజలంతా హెచ్చరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 20)
యర్రగొండపాలెం మండల పరిధిలోని యర్రగొండపాలెం, మిల్లంపల్లి, కొలుకుల 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ల పిడర్ పరిధిలో మరమ్మత్తులు, విద్యుత్ లైన్‌లకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగింపు పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామని యర్రగొండపాలెం విద్యుత్ ఏఈ టి.అల్లూరయ్య తెలి పారు. ముఖ్యంగా మిల్లంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మిల్లంపల్లి, మెట్టబోడు, మురారిపల్లి, పంది వానిపల్లి, యర్రగొండ పాలెం టౌన్, యర్రగొండపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని యర్రగొండపాలెం, బోయలపల్లి, నరసాయపాలెం, చెర్లో తండా, పందివానిపల్లి గ్రామాలతో పాటు కొలుకుల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొలుకుల 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ల పిడర్ పరి ధిలో, వీరభద్రాపురం, గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాల లో విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుం దన్నారు. కావున ఆయా గ్రామాల ప్రజలు, రైతులు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని ఆయన కోరారు.

# స్కూల్ బస్సు డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

## స్కూల్ యాజమాన్యం బస్సుల పై, డ్రైవర్లపై దృష్టిసారించాలి





(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 20)
కంభం పట్టణంలోని వివిధ పాఠశాలలను సందర్శించి మార్కాపురం మోటార్ వాహన ఇన్స్పెక్టర్ మాధవరావు, కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావులు కలిసి స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ స్కూల్ బస్సులు నడిపేటప్పుడు చిన్నపిల్లలు ఉన్నారని దృష్టిలో ఉంచుకోవాలని, అలాగే డ్రైవర్లు బస్సులు ఎక్కేటప్పుడు బస్సులు సరిగా ఉన్నాయా లేవా చూసుకోవాలన్నారు. ఏదైనా లోపం ఉంటే వెంటనే స్కూల్ యాజమాన్యానికి చెప్పాలని అలా కాకుండా ఎలాపడితే అలా స్కూల్ బస్సులు నడిపినా, లైసెన్సులు లేకుండా బస్సులు నడిపినా కఠిన చర్యలు తప్పవని, మద్యం సేవించకుండా వాహనం నడపాలని తెలిపారు. అలాగే స్కూల్ యాజమాన్యంతో ప్రతిరోజూ తప్పకుండా బస్సులపై శ్రద్ధవహించాలని అతివేగంతో నడిపే డ్రైవర్లను తొలగొంచాలని పిల్లల తల్లితండ్రులు మీపై నమ్మకంతో మీ స్కూలులో చేర్పిస్తారని పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరిగినా స్కూల్ యాజమాన్యం బాధ్యత వహించాలని హెచ్చరించారు. స్కూల్ పరిసరాలను డ్రోన్ కెమెరా సహాయంతో పరీక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్సు డ్రైవర్లు, స్కూల్ యాజమాన్యం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 20)
యర్రగొండపాలెం మండలంలోని పాత గోల్లవిడిపి గ్రామంలో ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం జరిగిన ఒక విషాదకర సంఘటన అందరినీ కలచివేసింది. ఈ గ్రామానికి చెందిన బరిగెల శైలమ్మ (16) విద్యార్థిని ఇంట్లో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శైలమ్మ ఎస్సీ మాదిగ కులానికి చెందిన బాలిక. ఆమె గ్రామంలోనే నివాసం ఉంటూ విద్యాభ్యాసంలో కొనసాగుతోంది. కుటుంబికుల కథనం ప్రకారం ఆమె గత కొన్ని రోజులుగా మానసిక ఒత్తిడికి గురైనట్లుగా కనిపించిందని తెలియజేశారు. ఈ క్రమంలో 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు గుర్తించారు. ఈ ఘటనపై ఆమె సోదరుడు బరిగెల యెలిషా బాబు యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో శైలమ్మ ఆత్మహత్యకు ఎందుకు పాల్పడినదనే అంశంపై తన అనుమానాలను వెల్లడిస్తూ పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ మేరకు యర్రగొండపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని సిఐ సిహెచ్ ప్రభాకర్‌రావు, ఎస్ఐ పి చౌడయ్యా సందర్శించి పరిశీలించారు. ఈ కేసును ఎస్ఐ పి చౌడయ్య దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటన పట్ల గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయస్సులోనే ఓ బాలిక ఇలా బలవన్మరణానికి పాల్పడటం కలచివేసే విషయం అని పలువురు అంటున్నారు. కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# రామయ్యకు నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 20)
కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.. శ్రీకాంత్‌ను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, దావులూరి దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వీల్ చైర్స్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 20)
హనుమంతునిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న వారికి వీల్ చైర్స్ డిస్ట్రిబ్యూటర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఫ్లోరోసిస్ అధికారి అయిన డాక్టర్ అనిల్ కుమార్, మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ భార్గవి, సిహెచ్‌ఓ వెంకట చెన్నయ్య ,ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com